క్లుప్తంగా

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

ముదిగొండ: సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు మానుకోవాలని, వ్యక్తిగత దూషణలు కించపరిచే విధంగా వ్యాఖ్యలు, వీడియోలు, ఫొటోలు పెడితే కఠినచర్యలు ఉంటాయని ఎస్సై గజ్జల నరేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వాట్సాప్ గ్రూపుల అడ్మిన్‌లు కూడా ప్రతిదీ పరిశీలన చేయాలని చెప్పారు. గ్రామాల్లో గొడవలకు దిగకుండా, వివాదాస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలని కోరారు. ప్రతీ వాట్సాప్ గ్రూపును, పోస్టులను పోలీస్‌లు ప్రత్యేకించి పరిశీలిస్తారన్నారు.

ఆరోపణలు సరికాదు


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం: బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి సోషల్ మీడియాలో పెట్టిన వీడియోల తీరు ఏమాత్రం బాగోలేదని, ఆరోపణలు సరికాదని పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు ఇనపనూరి భాస్కర్, మహిళా కమిటీ అధ్యక్షురాలు పులి శిరీష అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ.. మాదిగ కులానికి సీఎం కేసీఆర్ చాలా న్యాయం చేశారన్నారు. మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా కమల్‌రాజ్, సత్తుపల్లి అభ్యర్థిగా సండ్ర వెంకటవీరయ్యను కేటాయించడం సంతోషదాయకమన్నారు. ఈ సమావేశంలో దేవరకొండ చిరంజీవి, యాకోబు, దేవరకొండ రవి, బాలరాజు, కూరపాటి నాగేశ్వరరావు, దానయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'లో రాజకీయ జోక్యం వద్దు


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక తహసీల్‌లో యూడీసీ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందించారు. దళితులు, గిరిజనుల భూములకు ఇళ్ల స్థలాలకు పట్టాలు లేనివారికి గృహలక్ష్మి పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపులపాటి కుమారస్వామి, సనందన్ రావు, కృష్ణయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

వేధింపుల కేసు నమోదు

చింతకాని: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వేధింపుల కేసు నమోదైంది. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చినమండవ గ్రామానికి చెందిన రేణుకకు మూడేళ్ల క్రితం బోనకల్ గ్రామానికి చెందిన తోటపల్లి బుచ్చిబాబుపై బుచ్చిబాబుతో వివాహమైంది. కొంతకాలంగా రేణుకను శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో ఆమె చేసిన ఫిర్యాదు మేరకు భర్త బుచ్చిబాబుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మాణిక్‌రావు ఠాక్రే జన్మదిన వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న రాగమయి, నాయకులు

సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం సత్తుపల్లిలోని డాక్టర్ మట్టా దయానంద్ క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ మట్టా రాగమయి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎండి.కమల్ పాషా, కరుణాకర్, యూనిస్, మొరిశెట్టి సాంబశివరావు, భరత్, గణేష్, సాయి శ్రీనివాస్, రాధాకృష్ణ, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

కళాకారులకు అండగా ఉంటాం..

సత్తుపల్లిటౌన్: కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా స్థానిక డాక్టర్ మట్టా దయానంద్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి కమల్‌పాషా, వంగరి రాకేష్, సందీప్‌గౌడ్, సాయిశ్రీనివాస్, గణేష్, ఆనందన్, కిన్నెర మణి, రాధాకృష్ణ, అజయ్, రామకృష్ణ, యూనిస్, సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

భవనం.. శిథిలం..



కూలేందుకు సిద్ధంగా ఎన్నెస్పీ భవనాలు
- ప్రమాదకరంగా మారినా అందులోనే విధులు
- రెండేళ్ల క్రితమే తొలగించాలని కలెక్టర్ ఆదేశం..
- నూతన భవనాల నిర్మాణానికి ఇంకా అందని అనుమతి


క్వార్టర్స్ చుట్టూ దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు (ఇన్‌సెట్) నిరుపయోగంగా ఉన్న ఎన్నెస్పీ క్వార్టర్స్

తల్లాడ: మండలంలోని ఎన్నెస్పీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అక్కడి ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో భవనాలను 42 ఏళ్ల క్రితం ఎన్నెస్పీ కాల్వ తవ్వకాల సమయంలో నిర్మించారు. అవి ఇప్పుడు శిథిలమై ఉండడానికి పనికిరాకుండా మారాయి.

కంపచెట్లతో అల్లుకుపోయిన భవనాలు..

అప్పట్లో రెండెకరాల స్థలంలో డీఈ, ఏఈ కార్యాలయాలతో పాటు సిబ్బంది నివాసానికి క్వార్టర్లు నిర్మించారు. ప్రస్తుతం రేకులషెడ్డుతో నిర్మించిన డీఈ, ఏఈ కార్యాలయాలు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి. ఇవి కూడా అంతంతమాత్రంగానే ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం వచ్చిందంటే చాలు కార్యాలయాలు కురవడంతోపాటు ఫైళ్లు తడుస్తున్నాయి. ఇక సిబ్బంది ఉండే భవనాలు పనికిరాకుండా పోవడంతో ఖాళీ చేశారు. గోడలు పగుళ్లు వచ్చి, శ్లాబు పెచ్చులూడడంతో పాటు భవనాలపై కంపచెట్లు, పిచ్చిచెట్లు అల్లుకుపోయాయి.

రెండేళ్ల క్రితమే కలెక్టర్‌కు నివేదిక..

తల్లాడలో పది క్వార్టర్లు ఉన్నాయి. వీటిని తొలగించి నూతన భవనాలను నిర్మించేందుకు ఎన్నెస్పీ అధికారులు రెండేళ్ల క్రితమే కలెక్టర్‌కు నివేదిక పంపారు. రెండేళ్ల క్రితం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తల్లాడ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఎన్నెస్పీ భవనాలను పరిశీలించినప్పుడు నూతన భవనాలను నిర్మించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సైతం తల్లాడ పీహెచ్‌సీని 24 గంటల ఆస్పత్రిగా చేయాలని మంత్రికి వినతి అందించారు. దీంతో పీహెచ్‌సీకి ఎన్నెస్పీ స్థలంలో కొంత స్థలం కేటాయించారు. అంతేకాకుండా మండల పరిషత్ మీటింగ్ హాల్ ఇరుకుగా మారిన నేపథ్యాన ఎన్నెస్పీ స్థలంలో కొత్త హాల్ నిర్మించాలని తీర్మానించగానే ఎంపీ నామా నాగేశ్వరరావు రూ.20 లక్షలు నిధులు కేటాయించారు. అయితే, ఈ ప్రతిపాదనల్లో ఏది కూడా కార్యరూపం దాల్చలేదు.


శిథిల క్వార్టర్స్‌లోనే కొనసాగుతున్న ఎన్నెస్పీ సబ్ డివిజనల్ కార్యాలయం

అనుమతి తప్పనిసరి..

ప్రస్తుతం ఎన్నెస్పీ స్థలాన్ని ఇతర శాఖలకు స్థలాన్ని కేటాయించాలంటే జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి అనుమతి రావాల్సి ఉంది. దీనికోసం మొదట ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదిక పంపాలి. అక్కడ నుంచి అనుమతి వచ్చాకే ఇతర శాఖల కార్యాలయాలను నిర్మించుకోవచ్చు. అయితే, ఈ విషయంలో అడుగులు పడకపోవడంతో శిథిల భవనాల్లోనే కాలం గడపాల్సి వస్తోంది.

శిథిలమైన క్వార్టర్లు తొలగించాలి..



ఎన్నెస్పీ స్థలం ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి అనుకూలంగా ఉంది. శిథిలమైన క్వార్టర్లను తొలగించి ప్రభుత్వ శాఖలకు అవసరమైన భవనాల నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదిస్తే ఫలితం ఉంటుంది.
– గుంటుపల్లి వెంకటయ్య, తల్లాడ

అనుమతి వస్తేనే ఇతర శాఖలకు..



ఎన్నెస్పీ స్థలాన్ని ఇతర ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణానికి కేటాయించాలంటే ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల శాఖ సెక్రటరీ అనుమతి తప్పనిసరి. ప్రస్తుతం సబ్ డివిజన్, ఏఈ కార్యాలయాలూ శిథిలావస్థకు చేరాయి.
– వి.శ్రీనివాసరావు, ఇరిగేషన్ డీఈ, తల్లాడ

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ శకుంతల

కారేపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ మాలోతు శకుంతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరై సమావేశం మధ్యలోనే ప్రజాప్రతినిధులు వెళ్లిపోయారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి విన్పిస్తున్న క్రమంలో పలుమార్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ కలుగజేసుకుని ప్రసంగిస్తుండటంతో ఎంపీడీఓ తీరుపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేస్తు సమావేశంలో మధ్యలోనే వెళ్లిపోయారు. అంతకుముందు ఎంపీపీ మాలోతు శకుంతల మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సురేష్ కుమార్, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంఈఓ జయరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ


కొణిజర్ల: నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ, సర్పంచ్‌లు


కల్లూరు: అందజేసిన గైడ్లతో విద్యార్థులు

కొణిజర్ల: మండల పరిధిలోని రామనర్సయ్యనగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ పుస్తకాలను ఎంఈఓ మోదుగు శ్యాంసన్, సర్పంచ్ కొర్రా కాంతమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పాండురంగయ్య, వాసిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యాయులు డీవీటీ ప్రసాద్, లక్ష్మణ్, జయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గైడ్లు పంపిణీ..

కల్లూరు: కల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌ఎంఎంఎస్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ చలువాది నగేష్ గైడ్లు పంపిణీ చేశారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలల్లో నెగ్గిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి లంకా అప్పలనాయుడు, కోశాధికారి రాయల సత్యనారాయణ, ఇందోజు రమేష్, హెచ్‌ఎం లక్ష్మీనరసయ్య, వీరరాఘవయ్య, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


వైరారూరల్: పంపిణీ చేసిన చీరలతో వృద్ధులు

వృద్ధులకు చీరలు..

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామంలో సరస్వతి రామరాజు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె రూపా మంగళవారం నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం దాసరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, గరికపాడు జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం చావా శ్రీనివాసరావు, పీఆర్టీయూ నాయకులు డి. సత్యనారాయణ, వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

జూడో చాంపియన్ షిప్‌లో రెండో స్థానం


రెండో స్థానం సాధించిన అనూష

కల్లూరు: కల్లూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది పెద్దబోయిన రామనరసింహా రావు కుమార్తె అనూష కరీం నాగర్‌లో నిర్వహించిన జూనియర్ జూడో చాంపియన్ టోర్నమెంట్‌లో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని సాధించింది. ఈ మేరకు అనూషను పీఈటీ పసుపులేటి వీర రాఘవయ్య, కంద్రాతి రాధాకృష్ణ, ఏనుగుల అంజి తదితరులు అభినందించారు.

ఓటు హక్కుపై అవగాహన


మాట్లాడుతున్న బాబ్జీప్రసాద్

కల్లూరు: ఐకేపీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనంలో మంగళవారం కలెక్టర్ ఆదేశానుసారం ఓటు హక్కుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్‌లు మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాలు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ దీపికలు, గ్రామ సమాఖ్య సభ్యులు ప్రత్యేక సమావేశాలతో ఓటు లేని వారి సర్వే నిర్వహించి, 18 ఏళ్ల వారు తమ ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్రామారావు, సీసీలు వెంకటేశ్వర్లు, శ్యామలాదేవి, రాజ్యలక్ష్మి, ఫాతిమ, ఆనందకుమారి, రాధారుక్మిణి, అపర్ణలక్ష్మి, వీఓఏలు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం..


సత్తుపల్లిటౌన్: అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తల్లాడ: అంజనాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో నాయకులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు మరోమారు అసెంబ్లీ టికెట్ ప్రకటించిన నేపథ్యాన స్థానిక మెట్టాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతితో పాటు మాధురి మధు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, గోగుల మూడి బాలాజీరెడ్డి, పెద్దిరాజు, చల్లగుండ్ల కృష్ణయ్య, మోరంపూడి ప్రభాకర్, గొర్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

తల్లాడ: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు బీఆర్ఎస్ టికెట్ కేటాయించడంతో పలు ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనాపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, జీవీఆర్, నల్లబోతు రామారావు, కేతినేని చలపతి, నాయుడు శ్రీను పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగురవేస్తాం

- జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్


సమావేశంలో మాట్లాడుతున్న కమల్‌రాజు

మధిర: మధిర గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాతా మధు, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని గుర్తుచేశారు. జెడ్పీ చైర్మన్‌గా తనకు అవకాశం ఇస్తే మధిరలో వంద పడకల ఆస్పత్రి, ట్యాంక్ బండ్, సమీకృత మార్కెట్ నిర్మాణామే రహదారుల అభివృద్ధికి పాటుపడ్డానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఆలోచించి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, ఎంపీపీ లలిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టికెట్ మాదిగలకు ఇవ్వాలి


దీక్షలో రామ్మూర్తి, నాయకులు

మధిర: మధిర నుంచి బీఆర్ఎస్ టికెట్ మాదిగలకు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన ఓట్లు సుమారు 50వేలు ఉన్నందున టికెట్ ఇస్తే విజయం సులవవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి టికెట్ తనకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బిళ్లపాటి బాబురావు పాల్గొన్నారు.

బీసీ బంధును సద్వినియోగం చేసుకోవాలి


యూనిట్లను పరిశీలిస్తున్న జ్యోత్స్న

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీబంధు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక సాయంతో యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారిణి జ్యోత్స్న అన్నారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో బీసీబంధు యూనిట్లను మంగళవారం ఆమె పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీసీ బంధుతో ప్రభుత్వం నుంచి పొందిన యూనిట్ల ఏర్పాటు కోసం లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసిన నగదును యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ఖర్చు చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లు తక్షణమే గ్రౌండింగ్ అయ్యే విధంగా పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన


కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి

కొణిజర్ల: కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని సిద్ధిక్‌నగర్‌లో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాజీ సర్పంచ్ బాగం హేమంతరావు విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడంతోపాటు రూ.500కే సిలిండర్ ఇస్తామని, పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని తెలిపారు. అనంతరం పెద్దమునగాల, పల్లిపాడులో పలువురి కుటుంబాలను పొంగులేటి పరామర్శించారు. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఎంపీపీ గోసు మధు, నాయకులు బానోత్ విజయాబాయి, బొర్రా రాజశేఖర్, సూరంపల్లి రామారావు, రాంపూడి రోశయ్య, జ్యోతి, ఏదునూరి శ్రీను, రాయల పుల్లయ్య, కోసూరి శ్రీనివాసరావు, వెంకటప్పయ్య, మోషె, నరేంద్రనాయుడు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మదన్, సురేష్ పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ

ఎర్రుపాలెం: సమాజంలో బాలల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు అధ్యక్షతన గ్రామస్థాయి బాలల సంరక్షణ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఏసీడీపీవో కృష్ణశ్రీ మాట్లాడుతూ... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. పిల్లలు లేని వారు నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాల్సి వుందన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎస్.హరిప్రసాద్, గ్రామ కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్‌లు వైవి సీతాకుమారి, వసంతరేఖ, ఆశమ్మ, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
వైరా వి. రాందాస్ - 98898 81843
ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24